

రోజ్ గార్ మేళా కార్యక్రమంలో అపాయింట్ మెంట్ లెటర్లు పొందిన వారితో వర్చువల్ గా మాట్లాడుతున్న ప్రధాని

# మన దేశం మార్పును చూస్తోంది

## ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాం: మోడీ

- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అనుబంధ రంగాల్లో భారీ ప్రగతి
- 71,426 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు

**న్యూఢిల్లీ:** వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇండియాలో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, దాని అనుబంధ రంగాల్లో భారీ ప్రగతిని సాధిస్తున్నామని చెప్పారు. ''ఇండియా ఇప్పుడు మార్పును చూస్తోంది. దేశం భారీ వృద్ధిని సాధించినప్పుడు.. స్వయం ఉపాధికి ఎన్నో అవకాశాలు ఏర్పడతాయి. ఈ రోజు భారతదేశం దీన్ని చూస్తున్నది'' అని అన్నారు. శుక్రవారం రోజ్ గార్ మేళా కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మాట్లాడారు. పారదర్శకత, వేగం ఉండేలా రిక్రూట్ మెంట్ ప్రక్రియలో ప్రభుత్వం భారీ మార్పులు చేసిందని చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం సాధించిన 71,426 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లను వర్చువల్‌గా అందజేశారు. రోజ్‌గార్ మేళా.. ప్రభుత్వానికి గుర్తింపుగా మారిందని చెప్పారు. గత ఎనిమిదేళ్లలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వల్ల స్వయం ఉపాధి రంగంలో లక్షలాది అవకాశాలు కల్పించామని ప్రధాని మోడీ చెప్పారు. ''ఓ కొత్త రోడ్డును నిర్మించినప్పుడల్లా.. అది దాని సమీపంలో స్వయం ఉపాధి కోసం మార్గాన్ని కూడా ఏర్పరుస్తుంది. కొత్త మార్కెట్లు పుట్టుకొస్తాయి.. దుకాణాలు తెరుచుకుంటాయి. రైతులు తమ పంట ఉత్పత్తులను కొత్త రోడ్డు వెంట తీసుకెళ్లడం సులభమవుతుంది. అలానే కొత్త రైల్వే లైన్లతో ఏదైనా ప్రాంతం అనుసంధానమైతే.. ఆ రీజియన్‌లోని మార్కెట్లు వృద్ధి చెందుతాయి..టూరిజం కూడా విస్తరిస్తుంది. ఇలాంటి వాటితో ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయి'' అని వివరించారు.

**పౌరుడే ఎల్లప్పుడూ కరెక్ట్**

ప్రతి ఉద్యోగి ప్రజలకు సేవ చేసేందుకు సంకల్పం తీసుకోవాలని ప్రధాని సూచించారు. 'వినియోగదారుడు అన్ని వేళలా కరెక్ట్' అనే మార్కెట్ సూత్రం మాదిరే.. 'పౌరుడు ఎల్లప్పుడూ కరెక్ట్' అనే మంత్రంతో పని చేయాలన్నారు. అందుకే ప్రభుత్వ రంగంలో ఉద్యోగాన్ని.. 'ప్రభుత్వ సర్వీసు' అని అంటారన్నారు.

**ఏటా 2 కోట్ల ఉద్యోగాలెక్కడ?: ఖర్గే**

ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందంటూ ప్రధాని మోడీని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ప్రశ్నించారు. ఎనిమిదేండ్ల పాలనలో 16 కోట్ల ఉద్యోగాలివ్వాలి.. ఇప్పటికి ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో యువతకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన ట్విట్టర్లో మోడీని ప్రశ్నించారు.

# దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- 'రోజ్‌గార్ మేళా'లో ఉద్యోగ నియామకపత్రాలు అందజేత



**శ, తెలంగాణ బ్యూరో:** కేంద్ర భుత్వంలో పని చేయడం అదృష్టంగా ావిస్తూ.. దేశాభివృద్ధిలో భాగస్వామ్యం ావాలని రోజ్‌గార్ మేళాలో కొత్తగా నియామక పత్రాలు ాందిన అభ్యర్థులకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపు చ్చారు. దేశవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉద్యోగాలు పొందిన 71 వేల మంది అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్స్ అందజేసేందుకు ప్రధాని మోదీ శుక్రవారం రోజ్‌గార్ మేళాను వర్చువల్‌గా ఢిల్లీ నుంచి ప్రారంభించారు. సికింద్రాబాద్‌లోని స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి నియామకపత్రాలు అందజేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో ఇండియా వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ రంగాల అధికారులు, కాలేజీ యాజమాన్యం, బోధన, బోధనేతర సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత భాగం కావాలి: కిషన్‌రెడ్డి



కంటోన్మెంట్: యువశక్తి దేశాభివృద్ధిలో భాగం కావాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రోజ్ గార్ మేళాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కోసం సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ కళా శాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని మంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఉద్యోగ అభ్యర్థులు వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు 10 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా ప్రధాని రోజ్ గార్ మేళాను ప్రారంభించినట్లు తెలిపారు. ఉద్యోగాల కల్పనలో మోదీ ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తోందని కేంద్ర, గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిశోర్ అన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు కిషన్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ విభా గాల్లో ఉద్యోగాలకు ఎంపికైన 99 మందికి పత్రాలు అందజేశారు.

# 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు మోదీ ఆశయం

## ● ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలు



సర్టిఫికెట్లు అందజేస్తున్న కిషన్‌రెడ్డి

**రెజిమెంటల్‌బజార్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి):** యువ శక్తిని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోని ఎస్‌వీ ఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన రోజ్గార్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో మాట్లాడటాన్ని వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ..ప్రధాన మంత్రి కేబినెట్ సమావేశంలో చర్చించి యువతకు 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. నెలకు 70వేల నుంచి లక్ష చొప్పున భర్తీ చేస్తు ఆజాదీకా అమృతోత్సవాల ముగింపు జరిగే ఆగస్టు 2023 లోపు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. చైనా, జపాన్ కంటే భారత దేశంలో యువత ఎక్కువ ఉందని, దేశాన్ని అద్భుత శక్తిగా అభివృద్ధి చేయడానికి యువత కృషి చేయాలని అన్నారు. ఉద్యోగాలు రాగానే ఉన్నతంగా ఎదగడానికి కష్టపడిన తల్లిదండ్రులను మరచి పోవద్దని అన్నారు. కొంత మంది తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలో వదిలివేయడం బాధాకరం అన్నారు. తల్లిదండ్రులను పూజించడం మరవొద్దని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ ఆఫ్ ఏపీ, తెలంగాణ అతుల్ ప్రణయ్, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ సంజయ్ బహదూర్, కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు.